నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 5, మార్చి, 2024




# ఈ నెల 11 వరకు పోలీస్ యాక్ట్ ,ఆంక్షలు యధావిధిగా అమలు

డీజేలకు ఎటువంటి అనుమతి లేదు పోలీస్ కమిషనర్ సునీల్ దత్



2లో..

- పేదల ప్రభుత్వంలో అందరూ ప్రజలకు జవాబుదారులే
- వైద్య సేవలపై మంత్రి ఆగ్రహం.
- ప్రభుత్వ డాక్టర్లు నిర్లక్ష్యం వీడండి పేదలకు వైద్య సేవలందించండి
- సింగరేణి భాదితులకు న్యాయం చేయండి
- పోడు పట్టాలు ఇచ్చినా అధికారుల వేధిస్తున్నారు...
- తీరు మార్చుకోండంటూ అటవీ అధికారులకు హెచ్చరిక

అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి ఆగ్రహం..

## నర్స్ పోస్టుల నియామకంలో

# అవినీతికి పాల్పడితే ఇంటి దారి తప్పదు



**సూర్య బ్యూరో/సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** నర్స్ పోస్టుల నియామకంలో అవినీతికి పాల్పడితే ఇంటి బాట తప్పదని హెచ్చరించారు రెవిన్యూ,సమాచార,హౌసింగ్ శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన సోమవారం పట్టణంలోని ఎం.ఆర్ గార్డెన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా సమావేశానికి మంత్రి ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా జరిగిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల్లో నిబద్ధత లేదన్నారు. గత ప్రభుత్వంలో సాగిన పద్ధతి ప్రకారం నడిస్తే ఇంటికి పంపడం ఖాయమని హెచ్చరించారు.



2లో..



## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని ఆకస్మిక తనిఖీ

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం రాజేంద్రనగర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వివరాలు 2లో..

## పాఠశాలలో పచ్చదనానికి

# తూట్లు

పాఠశాలలో పచ్చని చెట్లు నరికివేత

చెట్ల కొమ్మలు నరికి వంటకు వినియోగిస్తున్న కలప..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి, మార్చి 4)** మండల పరిధిలోని రేలకాయలపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లను నరికి వంట చెరుకుగా ఉపయోగిస్తున్నారు. ఎన్నో సంవత్సరాల కిందట నాటిన చెట్లు వేసవికాలంలో విద్యార్థులు సేద తీరుటకు ఎంతగానో ఉపయోగపడేవి. ఎండాకాలంలో విద్యార్థులు ఈచెట్ల నీడకిందనే కూర్చొని చదువుకునేది. వివరాలు 2లో..

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్వాధీనం చేసుకున్న స్థానికులు....

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని ఎర్రగడ్డ తండా గ్రామ శివారు దుబ్బ తండ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులు సోమవారం ఎవరికి వారే స్వాధీనం చేసుకున్నారు. వివరాలకు వెళ్తే గత ప్రభుత్వం లో 29 డబల్ బెడ్ రూమ్స్ ఇండ్లు కట్టడం జరిగింది. దీంతో అధికారుల నిర్లక్ష్య కారణంగా స్థానిక గిరిజనులు ఆక్రమించుకున్నారు. ఈ సమాచారం తెలిసిన రెవెన్యూ అధికారులు అక్కడ చేరుకొని ఇది చట్ట విరుద్ధం అని మరో మూడు రోజుల్లో గ్రామసభ నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయిస్తామని తాసిల్దార్ సురేష్ వారిని సర్ది చెప్పి అక్కడి నుండి ఖాళీ చేయించారు.





## ప్రత్యేక డ్రైవ్‌లో ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి



2లో..

# ప్రతిరోజు ప్రజా పరిపాలన

## – కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిడిఓ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
ప్రతి రోజు ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పెనుబల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ అన్నపూర్ణ ప్రారంభించారు. ఇప్పటి నుండి ప్రతిరోజు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం 6 గ్యారెంటి పథకాలు దరఖాస్తులు స్వీకరించి పరిశీలించి సమస్యలు నివృత్తి చేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీ ఓ వాల్మీకి కిషోర్, సూపర్ డెండెంట్ అచ్చవల్లి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హేతుబద్ధంగా ఇంటి పన్నులు నిర్ణయించాలి

## –మాజీ ఎంపిపి బొంతు సమత



వైరాసూర్యమేజర్ న్యూస్:
వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు హేతుబద్ధంగా నిర్ణయం చేయాలని మాజీ ఎంపిపి బొంతు సమత డిమాండ్ చేశారు. సోమవారం వైరా సిపిఎం కార్యాలయం లో కురుగుంట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సుందరయ్య నగర్ శాఖ సమావేశంలో సమత మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు భారం ఎక్కువగా ఉందని రెండు గదులు రెకులు ఇంటికి వేలాది రూపాయలు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు, మున్సిపాలిటీ అధికారులు ఇంటి ఇంటి కి సర్వే చేసి ఎక్కువ వచ్చిన పన్నులు భారం తగ్గించాలి అని అన్నారు,తెల్ల రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్తు అందించాలి విద్యుత్ శాఖ రూపొందించిన జాబితాలో కొందరు పేర్లు లేకపోవడం తో ఎక్కడా ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మందడపు రామారావు నారికొండ అమరేంద్ర వడ్లమూడి మధు ఎస్ కె పాషా, ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన కత్తుల వినీల



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్
మార్చి 4 ఖమ్మం నగరం టేకులపల్లి కేసీఆర్ టవర్ లో నివాసం ఉంటున్న నిరుపేద యువతి కత్తుల వినీల ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికయ్యారు ఇటీవలే ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో గురుకుల టీజీటీ, పీజీటీ జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టులలో ఘనవిజయం సాధించారు తండ్రి కత్తుల వీరనరసింహ 2011లో మృతి చెందారు. వీరిది పేద కుటుంబం తల్లి వెంకటలక్ష్మి వీరిది చిన్నపాటి హోటల్ రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబం సోదరి కత్తుల వివేక ఎంఏ (తెలుగు) చదివారు కత్తుల వినీల డిగ్రీలో బీఈడీ, ఎంఏ (ఆంగ్లం),ఎల్ఎల్ బి, ఎంఏ (సోషియాలజీ) పూర్తి చేశారు . రఘునాథపాలెంలోని మైనార్టీ గురుకుల విద్యాలయంలో పొరుగు సేవల ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేశారు. తాను విజయం సాధించినందుకు కాలనీవాసులు, పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు.

# మాకూ..ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

## – గత గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు వేడుకోలు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
గత ప్రభుత్వంలో పట్టాలిచ్చిన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మండాలపాడు గ్రామస్తులు అభ్యర్థించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పెనుబల్లి తహసిల్దార్ గంటా ప్రతాప్, ఎంపీఓ వాల్మీకి కిషోర్ వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వం గృహ లక్ష్మిపేరట పట్టాలిచ్చి మోసం చేసిందని గృహలక్ష్మి పథకంలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం సెప్టెంబర్ లో గృహలక్ష్మి పేరట పేద ప్రజలకు పట్టాలిచ్చి ఇంటి నిర్మాణం చేసుకోమని చెప్పిందని అన్నారు. లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టి పునాదులు వరకు నిర్మించారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేయడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టిన గృహాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు,5 లక్షల తో పాటు కేంద్ర ప్రభుత్వం మరో 10 లక్షలు ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి తక్షణమే ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గృహలక్ష్మి పథకం లో పట్టాలు పొందిన మండలపాడు గ్రామానికి చెందిన నాగ సుజాత, సాంబారు కనకదుర్గ, సమ్మెట నందిని,గాయం శ్రీదేవి,గోసు చుక్కమ్మ తదితరులు ఇంటి నిర్మాణం లో ఉన్నారు.అలాగే పెనుబల్లి మండలంలో నిర్మాణం లో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి లిస్ట్ లోనే ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కందే సత్యం, తోట ప్రసాద్, సమ్మెట నాగేశ్వరరావు, సంబారు రామారావు, గోసు నరసింహారావు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖ తనిఖీలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సరైన తనిఖీలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతుంది. పెనుబల్లి మండల పరిధిలో గత మూడు రోజుల నుండి సేల్ టాక్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోమవారం వియ్యం బంజర్ కొత్తగూడెం రోడ్డులో ట్రాన్స్పోర్ట్ లారిని తనిఖీలు చేసి పత్రాలు పరిశీలించారు.. అంతకు ముందు సరైన పత్రాలు లేని ఆటోని తనిఖీ చేశారని స్థానికులు తెలియజేశారు. గత మూడు రోజుల నుంచితనిఖీలు నిర్వహిస్తున్నా ఒక కేసు కూడా నమోదు కాకపోవడం స్థానిక ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వివిం బంజర్ సెంటర్లోని దుకాణాల్లో తనిఖీలు చేయకపోవడం స్థానిక ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# రాంనారాయణకు కూనంనేని, మల్లు నందిని పరామర్శ..



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...
ఖమ్మం టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు. కాంగ్రెస్ నేత మల్లు నందిని పరామర్శించారు. ఇటీవల రాంనారాయణ గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధితమే. సోమవారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని రాంనారాయణ ఇంటికి కూనంనేని సాంబశివరావు, మల్లు నందిని వెళ్లి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జికేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేందర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు వై. మాధవరావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధనాచారి, కళ్యాణ్, రమేష్ తదితరులు ఉన్నారు.

# కల్లూరు శివాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

## – నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న దృశ్యం



కల్లూరు సూర్య న్యూస్ మార్చి (4) :
కల్లూరు లోని శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (అయ్యప్ప స్వామి) శివాలయంలో సోమవారం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్గా మాడిశెట్టి వెంకటేష్ తో పాటుగా ,పాలకవర్గ సభ్యులుగా పెద్ద బోయిన శివకృష్ణ ,ఎనుముల రాము, తిరుమలగిరి లక్ష్మయ్య, బుర్రి లక్ష్మయ్య, మూకర నాగమణి, అబ్బూరి యుగేందర్లు ఎంపికైనారు .దేవాదాయ, ధర్మాదాయ ,శాఖ ఖమ్మం డివిజన్ ఇన్స్పెక్టర్ ఆర్ సమత నూతనంగా ఎన్నుకోబడిన వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎంపికైన వెంకటేష్ తో పాటుగా పాలకవర్గ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు జాబిశెట్టి ఆసుపత్రి అధినేత జాబిశెట్టి శ్రీనివాసరావు, ఆలయ ఈవో ఎస్ డి ప్రసాద్లతో పాటుగా నాయకులు బుర్రి వీరయ్య, కృష్ణం శెట్టి కొండలరావు, లక్ష్మణరావు ,పెద్ద బోయిన లక్ష్మీ నరసింహారావు, పెద్ద బోయిన నారాయణరావు ,ఎస్కే ఉస్మాన్, ధారా రంగ ,జక్కు కృష్ణయ్య, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం తుమ్మలపల్లి వద్ద జాతీయ రహదారి పై కొత్త కారాయి గూడెం గ్రామానికి చెందిన నెల్లూరి బోధన చారి తన బైక్ పై అతి వేగంగా విం బంజర్ వైపు వెళుతుండగా బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 ద్వారా పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అధికారుల పర్యవేక్షణ లోపంతో పలుచోట్ల నాసిరకపు రోడ్లు

**–ఇబ్బందులు పడుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు**

**–రాజుల సొమ్ము రాళ్ళ పాలు.. ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ల పాలు?**

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో ఇటీవల నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణం ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టింది. పదికాలాలు పదిలంగా ఉండాల్సిన సిసి రోడ్ల నిర్మాణం కాంట్రాక్టర్ల కక్కుర్తికి నెలలు గడవకముందే కంకర్ తేలుతూ దర్శనమిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణలో దగ్గర ఉండి చేయాల్సిన రోడ్డును కొందరు అధికారులు అమ్యమ్యాలకు కక్కుర్తి పడి పరివేక్షణ కూడా లేకుండా గోదావరి ఇసుకతో వేయాల్సిన సిసి రోడ్డును స్థానిక వాగులలో దొరికే నాణ్యతలేని ఇసుక, రోడ్డు వేసేటప్పుడు తగిన మోతాదులో కంకర ఇసుకకు తగ్గ సిమెంట్ వేయక నాణ్యత లేక వేసిన కొద్ది రోజులకే కంకర తేలుతూ దర్శనమిస్తుంది. ప్రజలు ఆ రోడ్డుమీద నడవాలంటేనే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గతంలో రోడ్డు



లేనప్పుడే ప్రశాంతంగా ఉందని ఈ నాణ్యత లేని రోడ్డు వేయడం వల్ల ఉదయాన్నే చీపిరితో ఊడిచితే కంకర చిప్స్ వస్తున్నాయని స్థానిక మహిళలు వాపోతున్నారు. రోడ్డుపై కంకర బయటపడటంతో



రోడ్లపై చెప్పులు లేకుండా నడిచేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కంకర పాదాల్లో గుచ్చుకు ఉండడంతో రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపిడిఓ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని శంభునిగూడెం, చంద్రుతండా, కొత్తతండా జి, బిల్లుడు తండా, మద్రాస్ తండా గ్రామ పంచాయతీలలో టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రవీంద్ర రావు సోమవారం పాఠశాలలు, నర్సరీలను సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. చంద్రు తండా ప్రైమరీ స్కూల్, కొత్తతండాజిలో గల అంగన్వాడి, ప్రైమరీ స్కూల్ ను తనఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరును అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజన మేను ను పరిశీలించి సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి లక్ష్మి గణేష్ గాంధీ, అదనపు కార్యక్రమ అదికారి కాలంగి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఉమా మహేష్, రమాదేవి, నరేష్, మరియు సాంకేతిక సహాయకులు స్వప్న, వెంకటరమణ, , క్షేత్ర సహాయకులు బాలాజీ, శిరోమణి,వీరన్నలు పాల్గొన్నారు.

## ఇల్లందులో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.

ఇల్లందుటౌన్,సూర్య (మేజర్న్యూస్) – ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మధ్య దళారీలు, వ్యాపారుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలి సంఘం(ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న నాయకులపై, రైతులపై పోలీసులు లాఠీ చార్జ్ చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి, కొక్కు సారంగపాణి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పట్టణ నాయకులు తోడేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మిర్చి క్వింటాకు రూ 20వేలు జెండా పాట పెట్టి రూ 16 వేలకే మధ్య దళారీలు, వ్యాపారులు కుమ్మక్కై కొనుగోలు చేస్తూ రైతులను విపరీతంగా దోపిడీ చేస్తున్నారని తెలిపారు. మధ్య దళారీలు, వ్యాపారుల దోపిడీని అరికట్టాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన చేస్తున్న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, అఖిలభారత రైతుక్షులి సంఘం రాష్ట్ర (ఏఐకేఎంఎస్) అధ్యక్షులు వి.కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి, వై ప్రకాష్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ తదితరులపై లాఠీ చార్జి చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. రైతే దేశానికి వెన్నుముక అంటూనే రైతు నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారిన రైతాంగ సమస్యలు పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా మధ్య దళారీల, వ్యాపారుల దోపిడీని అరికట్టి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, అరెస్ట్ ఐన వారిని బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు, అరుణోదయ రాష్ట్ర నాయకులు బొగ్గారపు వెంకన్న, న్యూడెమోక్రసీ పట్టణ నాయకులు తేజావత్ లాలు,బొగ్గారపు రాజు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్ వాడీకేంద్రాలకు సిసీ కెమెరాలు,బయ్మెట్రిక్ పెట్టేప్రతిపాదన విరమ్నించాలి

**-సిఐటియు.**




ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)– అంగన్వాడి కేంద్రాలకు సిసి కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టే ప్రతిపాదనను విరమించాలని తెలంగాణా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ , సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నభి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిఐటియు జిల్లా నాయకులు తాల్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిపెస్టోలు అంగనివాడీలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలన్నారు.మౌళిక వసతులు కల్పించాలని,నాణ్యమైన పోష్టిక ఆహారం సప్లైచేయాలని,కమీషన్ల , కాంట్రాక్టర్ల కోసమే సీ సి కెమెరాలు, బయ్మెట్రిక్ అంగన్వాడీ కేంద్రాలకు పెట్టాలనే ప్రభుత్వ ప్రతిపాదనలు విరమ్నిచుకోవాలని తెలంగాణఅంగన్ వాడీటీచర్స్ ,హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ డిమాండ్ చేస్తుందన్నారు. అంగన్ వాడీ టీచర్లను తమ పని తాము చేసుకునే అవకాశం లేకుండా ప్రభుత్వం చెప్పే అదనపు పనులు రద్దు చేయాలన్నారు. బీ ఎల్ ఓ డ్యూటీ లు రద్దు చేయాలని అంగన్వాడీ విధులు సక్రమంగా నిర్వహిస్తున్న వారిపై అదనపుబాధ్యతలు పెట్టడం సరికాదని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో మౌళికవసతులు కల్పించాలని,జనన మరణ సర్వేలు ,గృహ సందర్శనలు ఒక టీచర్ కి రెండు మూడు సెంటర్లకు ఇన్చార్జి ,రెండు మూడు గ్రామాల బిఎల్ఓ డ్యూటీలు ఇవ్వటాన్ని రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ క్రమంలో అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు ఉండకుండ చేస్తున్నటువంటి ప్రభుత్వ చర్యలు ఏవిదంగా ఉన్నాయాంటే అంగన్వాడి కేంద్రాలకు సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉందన్నారు. పెదప్రజలకు ఇన్ టైంలో పోషకాహారాన్ని అందించలేని ప్రభుత్వం ఇప్పుడు అంగన్వాడి కేంద్రాలకు సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానం తీసుకురావడం అంటే అంగన్వాడి సిబ్బందిని దొంగలుగా చిత్రీకరించటమే అవుతుందని అన్నారు.నెల నెల బిల్లులు ఇచ్చిన ఇవ్వకపోయినా పోషకాహారం ఇన్ టైం లో రాకపోయినా అంగన్వాడీలు తన సొంత డబ్బులతో కొని పిల్లలకు పోషకాహారాన్ని అందిస్తా ఉంటే వారి సేవలపై ఇలా పెట్టడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు.ప్రాజెక్టు మీటింగ్, సెక్టార్ మీటింగ్ పెట్టి సంవత్సరాల తరబడి టిఏడీఏ లు ఇవ్వరని వారు వాపోయారు.చాటలు చీపుర్లు సోపులు వంట పాత్రలు కుక్కర్లు వంట పోయిలు సంవత్సరాల తరబడి ఇవ్వరని,వీటి గురించి ఆలోచించని ప్రభుత్వం బయోమెట్రిక్ సీసీ కెమెరాలు పెట్టడమేంటని విమర్శించారు.ప్రతి కార్మికుడికి కనీస వేతన రూ 26వేలు ఇవ్వాలని చట్టం చెప్తుంటే ఆ చట్టబద్ధ వేతనాన్ని ఇవ్వకుండా చాలీచాలని వేతనాలు ఇస్తూ ఒకపక్క జీతాలు ఇస్తూనే రెండో పక్క అంగన్వాడి కేంద్ర నికే పెట్టుబడి పెడుతుందన్నారు.కనీస వేతనాల గురించి ఆలోచించని ప్రభుత్వం అంగన్వాడీల మీద నిగపెట్టడం దుర్మార్గం అని అన్నారు. దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పిల్లలను తీర్చిదిద్దటములో మెరుగైన పౌష్టికాహారం అందించడంలో మెరుగైన పాత్ర పోషిస్తున్న అంగన్వాడి టీచర్స్ కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు .అంగన్వాడీ కేంద్రలకు ఇన్ టైంలో మెరుగైన పౌష్టికాహారం అందించాలన్నారు. పక్కాభవనాలు పంపులు మౌలిక వసతులు కల్పించాలన్నారు.అంగన్వాడి కేంద్రాలకు టాయిలెట్ సౌకర్యం మంచినీటి సౌకర్యం ఫ్యాన్లు కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశం లో కల్లేపల్లి మరియ,హుస్సేన్, రాజు,ఫాతిమా, రాంబాయి,ఆలేటి సంధ్య, కుమారీ సుజాత అరుణ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో సీనియర్ల భవిష్యత్తు ఏమిటి

**– కష్టకాలంలో పార్టీ జెండా మోసినా కనికరించరా....**

**– కనీసం నామినేటెడ్ పదవులు అయినా ఇస్తారన్న ఆశతో ఉన్నాం..**

**– పార్టీ అధిష్టాన నాయకులను కలుస్తూనే ఉన్నాం..**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– గత సార్వత్రిక ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఉవ్విల్లూరిన ఆశవాహులకు చివరి క్షణంలో టికెట్ దక్కక పోవడంతో నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. కొందరు ఆశావాదులు రెబల్గా పోటీ చేయగా మరికొందరు టిఆర్ఎస్ పార్టీలోకి వలస వెళ్లారు. కాగా కొందరు ఆశావాదులు పార్టీలోనే ఉంటూ, అధిష్టాన సూచనలను పాటిస్తూ కనీసం నామినేటెడ్ పదవులు ఏమైనా వస్తాయోమన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. పార్టీ కష్టకాలంలో జెండా మూసి నియోజకవర్గం లోని ఐదు మండలాల ప్రజలను కాంగ్రెస్ వైపు దిష్టి మళ్లించిన నేతలకు పార్టీ న్యాయం చేయాలని కోరుతున్నారు. అధిష్టాన వర్గం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం రాకపోయినప్పటికీ లక్షలాది రూపాయలు తమ సొంత డబ్బు ఖర్చు చేసి ఇల్లందులో పార్టీని నిలబెట్టిన నాయకులను పార్టీ అధిష్టాన వర్గం చూడాలని కోరుతున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ఎదురు తిరిగి ప్రశ్నించిన కార్యకర్తలను అనేక విధాలుగా నష్టపరిచినప్పటికీ పార్టీ జెండా విడువకుండా అనేక కష్ట నష్టాలకొడ్చి పని చేసిన నాయకులను పార్టీ అధిష్టానం వరకు గుర్తించాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ను ఆశించిన ఆశావాహులు కు అధిష్టాన వర్గం భరోసా ఇచ్చిందని, కొన్ని పరిస్థితుల కారణంగా ఆఖరి క్షణంలో టికెట్ ను చేజార్చుకున్న వ్యక్తులకు సముచిత స్థానం కల్పిస్తామని కూడా చెప్పినట్లు ఆశవాహులు నుండి వినబడింది. ఇదిలా ఉండగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ పేరును పరిశీలించాలని కూడా కొందరు ఆశావాహులు అధిష్టానాన్ని కోరారు.

## అరెస్టు చేసిన నాయకుల్ని వెంటనే విడుదల చేయాలి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో రైతులు పండించిన పంటను సరైన గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయకుండా దళారులు, వ్యాపారులు చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్నటువంటి క్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఆవునూరి మధు, అఖిలభారత రైతుకూలీ సంఘం(ఎఐకెఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి, జిల్లా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ , కల్తి వెంకటేశ్వర్లు వేరువేరు ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగారావు, లెనిన్, రాజు, బిక్షమయ్య , హరికృష్ణ, అజిత్, పాపారావు , మల్లయ్యలు పాల్గొన్నారు.



# బీసీల సంక్షేమం బిజెపితోనే సాధ్యం

**–బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్.**





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – బీసీ వర్గాల సంక్షేమం,అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమవుతుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమళ్ళ ఆనంద్ గౌడ్ అన్నారు.. బీజేపీ రాష్ట్ర నేత కుంజా ధర్మరావు ఇంటి ఆవరణలో జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన ఓబీసీ సామాజిక సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తూ సబండ వర్గాల ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా కులవృత్తులు చేసుకునే వారికి ఆర్థిక తోడ్పాటు అందించటం ఎంతో సంతోషకరమని, ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో లక్షల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కు కొనడానికి అవకాశం కలిగిందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించడం, క్యాబినెట్లో 27 మంది బీసీలకు మంత్రులుగా అవకాశం కల్పించారని , బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో అధిక ప్రాధాన్యతనిస్తూ బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్నా నాయకుడు అని అన్నారు. అనంతరం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ, తెలంగాలో ప్రకటించిన పార్లమెంట్ సీట్లలో సైతం బీసీలకు పెద్ద పీఠ వేశారని,విశ్వకర్మ యోజన పథకం ఎన్నికలతో సంబంధం లేకుండ నిరంతరం కొనసాగుతుందని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మరావు, ఓబీసీ రాష్ట్ర కోశాధికారి ఆకారపు రమేష్,మండల అధ్యక్షులు ములిసేట్టి రామ్మోహన్ రావు,ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న,ముత్యాల శ్రీనివాస్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, పిసి కేశవ్,యువమోర్చానాయకులు ములిశెట్టి నిఖిల్. అన్నం హరీష్. సోషల్ మీడియా మండల కన్వీనర్ అగునూరి రాంబాబు. సీనియర్ నాయకులు అల్లాడి వెంకట సుబ్బారావు. సూరత్ సుదర్శన్. కనసాని శ్రీనివాస్. పాండురంగ చారి. దొంతు నాగమణి. లంక విమల. స్వాతి. అన్నం సాయి లక్ష్మణ్, అక్క నాయుడు, అప్పారావు పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా గొడుగు శ్రీధర్ నియామకం



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)– భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడిగా గొడుగు శ్రీధర్ యాదవ్ ను జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్. నియమించారు.ఈ సందర్భంగా అటనా అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు తనపై నమ్మకంతో బాధ్యతను అప్ప చెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూనే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా జిల్లా అధ్యక్షుడు కే.వి.రంగా కిరణ్ సూచన మేరకు పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీను, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు శ్రీను యాదగిరి, సాగర్, లెనిన్. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ల

# అంబేద్కర్ భవనం చుట్టు ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టాలి

**– ఆల్ ఇండియా ఎస్సి, ఎస్టీ సంక్షేమా సంఘం**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి పంచాయితీలో ప్రభుత్వం ద్వారా మంజూరు కాబడిన 1ఎకరం స్థలంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిపూజా చేశారు. సోమవారం ఆల్ ఇండియా ఎస్సి, ఎస్టీ సంక్షేమా సంఘం ఆధ్వర్యంలో స్థలం చుట్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం వారిచే నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేయాంచాలని ఎమ్మెల్యేని కోరారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కామ్యూనిటీ హాల్ కు చెందిన ఒక ఎకరం భూమి చుట్టు ప్రహరీ గోడ చేయిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. భూమిపూజా అనంతరం సంఘం వారు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డి.ఎం.డబ్ల్యూ.ఓ ఈడి, ఎస్సి కార్పొరేషన్ కొత్వాలసంజీవరావు, పాల్వంచ తహసీల్దార్ వివేక్, పంచాయతీ రాజ్ డిఈ రామకృష్ణ, సీడీపీఓ, మిషన్ భగీరథ ఏఈ, సంఘం గౌరవ అధ్యక్షులు కాల్వ భాస్కర్ రావు, అధ్యక్షులు కాల్వ ప్రకాశరావు, నాయకులు ఎం.రాజేంద్రకుమార్, కె.దేవదాసు, కె.సోమయ్య, మోహనరావు, డి.నాగేశ్వరావు, రామస్వామి, చిన్న వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకటేశ్వర్లు, దేవదానం, సుందర్ రావు, శేఖర్, కె.శ్రీను, యాకయ్య, రామారావు, ఫ్రాన్సిస్, తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు.**
**– ఈ నెల 11 న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం**
**– సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన లో ప్రారంభోత్సవం.**





పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఎల్చిరెడ్డిపల్లి యస్ సీ కాలనీలో గృహ జ్యోతి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలులో భాగంగా గృహ జ్యోతి ఉచిత కరెంట్ పథకం అమలు చేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హామీలను ఇచ్చాం.. అమలు చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం వందల కొద్దీ బూటకపు హామీలను గుప్పించి, ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చిందంటే..అమలు చేస్తుందంతే అని గత పాలనపై చురకలు అంటించారు. హామీలను అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అవుతుంది. తాజాగా ఈనెల 11న సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటించనున్నారని.. ఈ పర్యటనలో ఆర్ గ్యారంటీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించడం ఈ జిల్లా వాసుల అదృష్టమన్నారు.

**–బాధిత కుటుంబాలను పరామర్శించిన పినపాక పాయం వెంకటేశ్వర్లు.**

ఇటీవల అనారోగ్యం కారణంతో మృతి చెందిన పోతురెడ్డిపల్లి గ్రామానికి చెందిన తునికి బాబూరావు దశ దిన ఖర్మలకు హాజరై , బాబురావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాబురావు కుటుంబ సభ్యుల తో మాట్లాడి ,వారికి మనో ధైర్యాన్ని నింపారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాథం, యూత్ కాంగ్రెస్ పార్టీ నియోకవర్గ ఉపాధ్యక్షుడు కొర్శ ఆనంద్ , గంగిరెడ్డి వెంకట రెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కస్తూరి లింగయ్య, దాట్ల రాజేష్, తోలెం అర్జున్, వీరా స్వామి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే నూతన ఉత్తేజం కలుగుతుంది

**– క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం**





పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – క్రీడలతో నూతన ఉత్తేజం కలుగుతుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సోమవారం గోపాలరావుపేట గ్రామంలో గల గ్రౌండ్ వద్ద ఆయన ప్రారంభించారు. కొద్దిసేపు క్రికెట్ ఆటను ఆడి అలరించారు. స్థానిక సీఐ కరుణాకర్ బౌలింగ్ చేయగా ఎమ్మెల్యే పాయం బ్యాటింగ్ చేసి అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం ఎంతో బిజీగా ఉంటూ ప్రజల శ్రేయస్సు కొరకు వార్తలు సేకరిస్తూ ఉంటారని, అలాంటి సందర్భాల్లో క్రికెట్ నిర్వహించడం వారిని నూతన ఉత్తేజపరచడమే అన్నారు. క్రిడలలో గెలుపు ఓవటములు సహజమని, గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో ముందుకు వెళ్లాలన్నారు. జర్నలిస్టుల సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు సైతం త్వరలో అందజేస్తామని తెలిపారు. గతంలో పినపాక నియోజకవర్గంలో ఇంటి స్థలాలు ఇచ్చిన ఘనత తనదే అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లును సైతం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కొనసా ఆనంద్,గంగిరెడ్డి వెంకట రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల రవీందర్ రెడ్డి, అర్జున్,బండారు సాంబ, శ్రీనివాస రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు గోగ్గల నాగేశ్వరరావు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, బూర శంకర్, సనప భరత్, కీసర సుధాకర్ రెడ్డి, అత్తె లక్ష్మీనారాయణ తదితర జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ కాదు మేడిపండు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– మేడిగడ్డ ప్రాజెక్టు మేడిపండు లాంటిదని, పాపాల పుట్ట అని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడిశాల రామనాథం విమర్శించారు. సోమవారం ఆయన బయ్యారం క్రాస్ రోడ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు 50 మీటర్ల వరకు మాత్రమే డ్యామేజీ అయిందని దానిని మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు ఇవ్వచ్చని విడ్డూరంగా మాట్లాడటం కేటీఆర్ తెలివితక్కువ తనానికి నిదర్శనం అన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ప్రభుత్వంలో మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి అవినీతి చేసి, ఇప్పుడేమో ముసలికన్నీరు కారుస్తున్నారన్నారు. ఒక పిల్లను పొంగితే ఇంత రాద్ధాంతమా అంటున్న కేటీఆర్ కు బుద్ధి ఉందా అని అన్నారు. ప్రతిపక్ష నాయకులకు సిగ్గు, శరము ఉంటే కేసిఆర్ కాలు ఒకటి తీసేయండి రెండో కాలుపై ఎంత వేటు పడుతుందో కేటీఆర్ కి అర్థమవుతుందన్నారు. ప్రాజెక్టులపై దోచుకునే కాడికి దోచుకున్నారని, ఇప్పుడు శ్రీరంగ నీతులు వల్లిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ ఎస్ నాయకులు నీతిమంతులైతే మేడిగడ్డ పిల్లరు ఎందుకు కుంగిందో చెప్పగలరా.. ప్రాజెక్టును పనికి రాకుండా చేసినారు.. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన మీకు ప్రభుత్వంపై అవాకులు చవాకులు మాట్లాడే అంత సీన్ లేదంటూ ఫైర్ అయ్యారు. మీరు చేసిన ప్రాజెక్టుల పై, మా కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు సంక్షేమ పథకాల గురించి ప్రజలు అర్థం చేసుకొని 2023 డిసెంబర్ 3 తారీఖున మిమ్ములను ప్రజలు ఇంటికి పంపించారని ఓటమిని జీర్ణించుకోలేక ప్రజలకు తప్పుడు సంకేతాలు చేరేలా మాట్లాడుతున్నారన్నారు. ప్రాజెక్టులపై సందర్శించేటప్పుడు మీ వెనక ఎంత బలం ఉన్నదో ప్రజలకు అర్థమైందని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏది మాట్లాడినా అబ్బర పోతున్నారని ఇకనైనా మీ బుద్ధిని మార్చుకొని ప్రభుత్వం చేసే పనికి సహకరించాలని గత పది సంవత్సరాల మీ పాలనలో అత్యధిక సంపన్నమైన తెలంగాణను అప్పుల ఊబిలో ముంచి మరో 25 సంవత్సరాలు కష్టపడి మీరు చేసిన అప్పులు మా ప్రభుత్వం చెల్లించిన కూడా ఇంకా అప్పులు మిగిలే ఉంటాయని దేశంలో ఉన్న అతి అనుభవం ఉన్న ఇంజనీర్ల సలహాలు సూచనలు పాటించకుండా కేసీఆర్ ఇంజనీర్ల వ్యవహరించి ప్రాజెక్టుపై నిధులు దుర్వినియోగం చేసి ఉన్నారన్నారు. దాని ఫలితమే మేడిగడ్డ విఫలమని దాని ఫలితమే రూ 1,40,000 కోట్లు ప్రజలపై భారం మోపారు మీ అవినీతికి నిదర్శనం ప్రజాధనం దుర్వినియోగం చేసారన్నారు. కేంద్ర నిపుణులు మేడిగడ్డ ప్రాజెక్టు పై పరిశోధనలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందజేశారని ఉపయోగం లేదని నిపుణులు చెప్పిన వినకుండా ఇప్పుడేమో మూరు?డిలా మాట్లాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలను ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాల వైపు దూసుకు వెళ్తున్నారని దానికి నిదర్శనం ఆరు పథకాలు అని కేటీఆర్ మీ తప్పుడు ఆలోచనలు ముఖ్యమంత్రి కి అవసరం లేదన్నారు. నైతికంగా ప్రజలలో నమ్మకం కెసిఆర్ కుటుంబ సభ్యులపై నమ్మకం లేదని ఆయన అన్నారు.

## సింగరేణిలో మహిళ ఉద్యోగులకు ఆటల పోటిలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్ )– అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా ఇల్లందు ఏరియాలో మహిళ ఉద్యోగులకు జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో సోమవారం నాడు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటిలలో గెలుపొందిన విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవాసమితి, కమ్యూనికేషన్ కో అర్డినేర్ లు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ మండల అధ్యక్షులుగా గడ్డం సతీష్ కుమార్

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– లయన్స్ క్లబ్ పినపాక మండల అధ్యక్షులుగా ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన గడ్డం సతీష్ కుమార్ ఎగగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా కార్యదర్శిగా నరేందర్, కోశాధికారిగా బుస్సి శ్రీను తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు గడ్డం సతీష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజులలో కూడా లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదలకు మరిన్ని సేవలు అందిస్తామని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.



## బిసి గురుకుల టెన్త్ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన



అశ్వారావుపేట సూర్య,(మేజర్న్యూస్)–పట్టణంలోని బిసి గురుకుల బాలికల పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థినిలకు పరీక్షలలో విజయం సాధించడం కోసం విద్యార్థులు ఎలా సిద్ధం కావాల అనే అంశంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, వైద్యులు పూర్ణచంద్లు మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలు సమయం వచ్చిందని కంగారు పడకుండా ప్రశాంతతను కలిగి ఇష్టంగా చదివి మంచి ఉత్తీర్ణతను సాధించాలని ఆయన తెలిపారు. అలాగే పరీక్ష సమయంలో ప్రతి రోజూ ఉదయం లేవగానే ప్రశాంతంగా కూర్చొని యోగ చేసి చదవాలని, అలాగే పరీక్ష హల్ కి పరీక్ష సమయం కన్న ముందే వెళ్ళడానికి ప్రయత్నించాలని, ప్రశాంతంగా ప్రశ్న పత్రం చూసి సీరియల్ నెంబర్స్ కరెక్ట్‌గా వేసుకుంటూ వచ్చిన ప్రశ్నను ముందుగా రాయాలని తెలిపారు. మనోధైర్యంతో ఉండాలని, ఎక్కువగా మంచి నీరు తీసుకుంటూ సమయానికి తగిన ఆహారం నిద్ర, ఉంటే ప్రశాంతంగా ఆరోగ్యంగా ఉంటారని కావున మనోధైర్యం కోల్పోకుండా సరైన ఆహారం తీసుకుంటూ ఎటువంటి ఆలోచనలు పెట్టుకోకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎంపిపి, వైద్యాధికారిని శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత సాహితి సదస్సుకు ప్రభాకరాచార్యులు



అశ్వారావుపేట సూర్య,(మేజర్న్యూస్)– వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు మార్చి 9,10 తేదీలలో కాకినాడ, దంటు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న అఖిలభారత తెలుగు సాహితీ సదస్సులో ప్రసంగించేందుకు అశ్వారావుపేటకు చెందిన ప్రముఖ సాహితీవేత్త సినిరె అవార్డు గ్రహీత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులుకు ఆహ్వానం అందింది. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో 10వ తేదీన జరిగే 14వ వేదికపై " కాళికాంబాసప్తశతి ప్రకృతి తత్వం" అనే అంశం పై ప్రసంగించి పత్రసమర్పణ చేయనున్నారు. అతిరథ మహారథులు పాల్గొనే ఈ సదస్సులో తనకు అవకాశం రావడంపట్ల వక్తల ఎంపిక కమిటికి, నిర్వాహకులకు ప్రభాకరాచార్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – పినపాక గ్రామం లో పామ్ ఆయిల్, మిర్చి, వరి క్షేత్రాలను వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం సందర్శించారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు,ఏఓ చాతరాజు, ఏఇఓ కేశవ రావు, ఏఇఓ లక్ష్మణ రావు, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి. పిఏసియస్ డైరెక్టర్ గునగంటి సమ్మయ్య, రైతులు సాయి బాబా, గోగి రెడ్డి రమణ రెడ్డి, బూర వీరబాబు పాల్గొన్నారు. డిఏఓ బాబూరావు పినపాక గ్రామం లో పంట పొలాలను సందర్శించారు. అందులో బాగంగా షేరు రామయ్య పామ్ ఆయిల్ క్షేత్రాన్ని సందర్శించి రైతులందరూ ఇదే విధంగా పంట మార్పిడి చేసుకుని వాణిజ్య పంటలను వేసుకుని లబ్ది పొందాలని తెలియ జేశారు. మిర్చి పంటలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మల్చింగ్ పద్ధతి ద్వారా కలుపు రాకుండా, నేల తేమ శాతాన్ని కాపాడుతూ ఎక్కువ రాబడి వచ్చేలా సహాయపడుతుందని తెలిపారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు ప్రారంభం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు ఖమ్మం లో మార్చి 4వ తేదీన (డి వీకే,భాస్కర్ నంది నగర్) భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా మొదటి రోజు మహాసభల ప్రారంభ సూచకంగా అరుణ పతాకాన్ని పిసిసి సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ కార్యదర్శి సుభాష్ దేవ్ ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుఆహ్వానం పలికారు. రుణోదయ సాంస్కిక సమైక్య కళాకారులు ఓ అరుణ పతాకమా చే గోనుమా రెడ్ సెల్యూట్, బాంబు ల వర్షం కురిసినా బారు పిరంగలు మోగిన ఎ తిన జండా దించకోయ్ అరుణ పతాకకు జై పాటలు పాడారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి సందేశం ఇచ్చారు. ప్రతినిధులకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా మహాసభలకు హాజరైన జర్మన్ కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్ పి డి నాయకులు సుష ప్రసంగిస్తూ ప్రపంచంలో సంప్రదాయ సామ్రాజ్యవాద దేశాలు ఉన్నాయనీ, వీటికి వ్యతిరేకంగా పోరాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న భారతదేశ పరిస్థితులను విశ్లేషిస్తూ వాటిని మార్చుకొని ఒక పార్టీగా మాసులైన్ గా ఏర్పడటం అభినందనియమన్నారు. ఇదే భారతదేశానికి మంచి మార్పుగా విశ్లేషించారు. అంతర్జాతీయ ఉద్యమానికి కూడా చాలా ఉపయుక్తం అవుతున్నదన్నరు నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మసాల్) కేంద్ర నాయకులు ఠాగూర్ కనాల్ మాట్లాడుతూ, మూడు విప్లవ పార్టీలు కలిసి ఒకే విప్లవ పార్టీగా ఏర్పడటం అంతర్జాతీయ ముఖచిత్రంలో కూడా ఇది ఘస్తున్నదనారు. ఇరుదేశాలలోప్రజలు, మహిళలపై దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు.

ఒకే మతం ఒకే సంస్కృతి పోతున్నదని అన్నారు. భారత్లో ని బహుళ విధానం స్థానంలో ఒకే మతం ఒకే నేషన్ తీసుకురావడానికి ఆర్ఎస్ఎస్ బిజెపి పనిచేస్తున్నది అన్నారు. నేపాల్ లో రాజ్య వ్యవస్థ పోయి గణతంత్ర వ్యవస్థ వచ్చిందని అది ఇంకా ప్రజాస్వామ్యం వైపు ప్రయాణం పూర్తి కాలేదు అన్నారు.

మళ్లీ నేపాల్ లో నిరంకుశ రాచరికం పునరుద్ధరణ కోసం ఓడిపోయిన పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.భరత్ లో ఆర్ఎస్ఎస్ నిరం కుశత్వన్ని నెలకొల్పటానికి ధర్మం పేరు మీద ప్రయత్నిస్తున్నారు. ఇరుదేశాలలో గణతంత్ర రాజ్యాలను నిర్మూలన చేసి, నిరంకుశ రాజ్యాలను తేవాలని పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు ఐక్య పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీలంక నుండి శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ సందేశాన్ని పంపారు. యూనిటీ కమ్యూ నిస్ట్ పార్టీ నాయకులు మురుగేషన్ పరస్రామన్ ప్రసంగించారు. అదేవిధంగా సిపిఐ ఎంఎల్ రెడ్ ఫ్లాగ్ నాయకులు సందేశం ఇచ్చారు. జర్మమన్ కమిషనర్ పార్టీ నాయకులు మహాసభలో పాట పాడారు. అదేవిధంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు అమరవీరులను గానం చేశారు.మహాసభలు ప్రారంభానికి ముందుగా ప్రతినిధులు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. మాసాల వేదిక మీద యూనిటీ మహాసభల ఆర్గనైజింగ్ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, పోటి రంగారావు, సుభాష్ దేవ్, సంజయ్ సింగ్ వి, దేవత శర్మ కే రమా,కేజీ రామచందర్, రిషి, కెచ్చేలా రంగయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, దినేష్ గోహైన్, అలెక్,తదితరులు వేదిక మీద ఆసిన్ లైనారు. మహాసభ హాలు నినాదాలతోకూడిన ఫ్లెక్సీలతో అలంకరించినారు.

## 6న మేన్స్‌కు జాబ్ మేళా

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఈనెల 6న జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ ద్వారా ఖమ్మంలోని టేకులపల్లి ఐటీఐ కాలేజ్ లో జిల్లాలోని నిరుద్యోగ యువకులకు జాబ్ నిర్వహిస్తున్నట్లు ఆశాఖ జిల్లా అధికారి కె.శ్రీరాం తెలిపారు.డోసిలే ఆన్లైన్ మార్ట్ లో పని చేసేందుకు డెలివరీ బాయ్స్,పిక్కర్స్,ఫ్యాకర్స్ 100 ఖాళీలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ ఉద్యోగాల కు 10వ క్లాస్ విద్యార్హత కలిగి ఉంటే చాలని తెలిపారు.వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్లలోపు ఉండాలని సూచించారు. ఈ జాబ్ మేళా ఓన్లీ మేన్స్ కు మాత్రమేనని సూచించారు.

# ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ

**– హైదరాబాద్ లో జరిగిన పార్టీ ఖమ్మం జిల్లా నేతల సమావేశంలో ఈ మేరకు చర్చించి, ప్రకటించిన కేసీఆర్**

**–పార్టీ శ్రేణుల హర్షం – వాడవాడలా సంబురాలు**





**ఖమ్మం, మార్చి 04 : సూర్య (మేజర్ న్యూస్):**

అంతా ఊహించినట్లే బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును కేసీఆర్ ఖరారు చేశారు. సోమవారం హైదరాబాద్ లో పార్టీ ఖమ్మం జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించి, ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎంపీగా రెండు సార్లు అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన నామ నాగేశ్వరరావు 2009, 2019 లోక్ సభ ఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో సునాయాసంగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పై 1 లక్షా 68 వేల 62 ఓట్ల భారీ మెజార్టీ తో ఖమ్మం ఖిల్లాపై విజయకేతనం ఎగురవేశారు . ఆ తర్వాత నుంచి పార్టీ లోక్ సభా పక్ష నేత గా లోక్ సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల వాణిని బలంగా వినిపిస్తూ తనదైన శైలిలో ప్రజల మద్దతుతో ముందుకు దూసుకుపోతున్నారు. 2005 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న నామ బీఆర్ ఎస్ లో 2019 మార్చి లో జాయిన్ అయి పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలిచి, ప్రత్యర్థి పార్టీపై ఘన విజయం సాధించారు. పూర్వ వరంగల్ జిల్లా డోర్నకల్ మండలం బలపాల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో నామ ముత్తయ్య, నామ వరలక్ష్మి దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించారు. పారిశ్రామిక వేత్తగా బహుముఖంగా రాణించిన నామ నాగేశ్వరరావు రాజకీయాల్లో కూడా తన మార్క్ రాజకీయంలో దూసుకెళుతూ తనదైన ముద్ర వేశారు. పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నామ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు గురించి లోక్ సభలో పెద్ద ఎత్తున గళం వినిపించారు. కేసీఆర్ , కేటీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీ కేంద్రంగా అవిశ్రాంతంగా పోరాడుతూ సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారు. అందుకే కేసీఆర్ ఆయన అభ్యర్థి త్వాన్ని మళ్లీ ఇప్పుడు ఖరారు చేశారు.

నామ అయితేనే అందర్నీ కలుపుకుపోయి సునాయా సంగా ప్రత్యర్థిపై విజయం సాధిస్తారని కేసీఆర్ బలంగా విశ్వసించినట్లు భావిస్తున్నారు.

**హర్షం – సంబురాలు**

నామ నాగేశ్వరరావు పేరును ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ప్రకటించడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షద్వానాలు వ్యక్తమవుతు న్నాయి. అన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు , పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబు రాలు చేసు కున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామను అత్యధిక బంపర్ మెజార్టీతో గెలిపించు కుంటామని పార్టీ శ్రేణులు ముక్త కంఠంతో స్పష్టం చేస్తున్నాయి.

# ఘనంగా సుమన్ షోటోకాన్ కరాటే స్పోర్ట్స్ గ్రాండ్ బెల్ట్ టెస్ట్ అవార్డ్స్











**ఖమ్మం, మార్చి 4, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరంలోని స్థానిక వర్తక సంఘం భవనంలో జల్లెల. శ్రీనివాసరావు (తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఉపాధ్యక్షులు) ఆధ్వర్యంలో షోటో కాన్ కరాటే స్పోర్ట్స్ గ్రేడింగ్ మరియు బెల్ట్ టెస్ట్ అవార్డు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సినీ హీరో ఎస్. ఎస్. ఎస్ కరాటే అసోసియేషన్ చైర్మన్ సుమన్ హాజరై పాల్గొన్న స్టూడెంట్స్ అందరికి సర్టిఫికెట్స్, బెల్ట్స్ అందజేశారు.

**అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన టేకులపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినిలు**

టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సంబంధించిన 26 మంది విద్యార్థినిలు మాస్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ లో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మైథిలి, పి.డి. మాదవిలత మాస్టర్ రామ కృష్ణ, విద్యార్థినిలు పి.శ్రీవల్లి, పుణ్యశ్రీ, ప్రశ్మితలను ప్రశంసించారు.

**శబాష్ వీరన్న**

వీరన్న కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సాయి గణేష్ నగర్ కు చెందిన బి. ఆనంద్ సాయి రామ్, దినేష్ సాయి రామ్ లను గ్రేడింగ్ మరియు బెల్ట్ టెస్ట్ లో ప్రదర్శన పట్ల అకాడమీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వివిద రాష్ట్రాల, జిల్లాల నుండి కరాటే మాస్టర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈనెల 11న జేఎల్ఎం అభ్యర్థులకు స్థంభం ఎక్కే పరీక్ష

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఈనెల 11న ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు సంబంధించి జూనియర్ లైన్ మెన్(జేఎల్ఎం) ఖాళీల భర్తీ కోసం స్థంభం ఎక్కే పరిక్షతో పాటుగా విద్యార్హత సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతోందని విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ. సురేందర్ తెలిపారు.అర్హులైన అభ్యర్థుల జాబితాను పోస్టు ద్వారా పంపిస్తామని చెప్పారు.ఎంపిక పూర్తిగా పారదర్శకంగా ఉంటోందని సురేందర్ స్పష్టం చేశారు.

## సిఐకి శుభాకాంక్షలు

### -జనసేన సచ్చు స్రవంత్ (ఖన్నా)



**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**
మార్చి 4 రఘునాధపాలెం మండల సిఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీహరిని కలిసి శుభాకంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు సచ్చు స్రవంత్ ఖన్నా ఈ కార్యక్రమంలో జెయస్ఆర్ అధినేత రామారావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి జండా పాట వ్యత్యాసం పై చర్య తీసుకోవాలి

### - తెలంగాణ రైతు సంఘం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**





ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మిర్చి జండా పాట ధరకు, రైతుల వద్ద మిర్చి కొను గోలు చేసే ట్రేడర్లు ధరలో భారీ వ్యత్యాసం చూపించి కొనుగోలు చేయడంపై చర్యలు తీసుకో వాలని సోమవారం తెలం గాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబుఆధ్వర్యంలో మార్కెట్ గ్రేడ్ వన్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్‌ను కలిసి కోరారు. ఈసం దర్భంగా తొలుత రైతు సంఘం బృందం మిర్చి యార్డ్ లో పర్యటించి రైతుల వద్దకు వెళ్లి కొనుగోళ్ల ధర గూర్చి అడిగి తెలుసుకున్నారు.బొంతు రాంబాబు మాట్లాడారు. క్వింటాకు ఐదు,ఆరు వేల తేడా వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.ఈ వ్యవసాయ సీజన్లో మిర్చి పంట తెగుళ్ళ, వర్షం ప్రభావం తో దిగుబడి తగ్గిందన్నారు. నాణ్యత పేరుతో రైతులకు, వ్యాపారులు ధరలో కోతను విధిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు,ఎస్.కె మీరా వాసిరెడ్డి ప్రసాద్, బండి రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెరుకు పల్లి కుటుంబ రావు, బాణాల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, నాగ సులోచన, ఎస్.కె బాబు రైతులు పాల్గొన్నారు.

## ఖమ్మం మిర్చి యార్డ్‌లో దళారుల ఆగడాలను అరికట్టాలని సీపీఐ ఎంఎల్ ధర్నా






**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో ఉన్న మిర్చి యార్డ్ లో దళారుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం వ్యవసాయ మార్కెట్ గెట్ ఎదుట సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,అఖిలభారత కూలి సంఘం (ఎయికేఎంఎస్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.మిర్చికి జండా పాట ధరను వ్యాపారులు ఎక్కువకు పాడి,క్వాలిటీ పేరుతో తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతన్నను నట్టేట ముంచుతున్నారని అన్నారు.రైతు కు మద్దతు ధర కల్పించడంలో ఆనాటి,ఈనాటి పాలకులు వైఫల్యం చెందారని మండిపడ్డారు.క్వింటా మిర్చిని 14 నుంచి 16 వేల ధరకు కొనుగోలు చేసి రైతు నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించని ఎడల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మార్కెట్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేస్తున్న లీడర్లను,త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.నాయకుల అక్రమ అరెస్టులకు నిరసిస్తూ,ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్,ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట రామిరెడ్డి, వై.ప్రకాష్, వెంకన్న,రమేష్,వివి రావు, మోహన్ రావు,సుదర్శన్, జానకి,శ్రీకాంత్ ,వెంకన్న పాల్గొన్నారు.

## రాంరెడ్డివెంకట్ రెడ్డి కుటుంబానికి సముచిత స్థానం కల్పించాలి

### - తీర్థాలలో కాంగ్రెస్ శ్రేణులు,అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా 8వ వర్ధంతి వేడుకలు






**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**
తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీతోనే ప్రయాణం చేసిన రాంరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబానికి ప్రజా ప్రభుత్వంలో సముచిత స్థానాన్ని కల్పించాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ కోరారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి ఎనిమిదో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రభుత్వ యుపిఎస్ స్కూల్ నందు విద్యార్థులకు స్వీట్లు , పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ...రాంరెడ్డి వెంకటరెడ్డి తో పాటే కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు సైతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూనే ఉన్నారన్నారు. పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగానే మృతి చెందిన తర్వాత కూడా పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో వారసుడు రాం రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి కాంగ్రెస్ జెండా చేత పట్టి పనిచేసినట్లు గుర్తు చేశారు. కావున ప్రభుత్వం గుర్తించి సముచిత స్థానాన్ని కల్పించడం ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బోడా వెంకన్న, కాంగ్రెస్ యువజన నాయకులు కందుకూరి వెంకటనారాయణ, కాంగ్రెస్ నాయకులు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బానోత్ కిరణ్, భానోత్ హరినాథ్ ,మధు ,మాచర్ల సంజయ్ ,మాచర్ల చిన్న ఉపేందర్, శ్రీను, నాగరాజు ,నాగయ్య, భూక్య గంగాధర్, భూక్యా నితిన్, పి. కృష్ణ ,బైరు ఉపేందర్, సంఘని వెంకటేష్, బొర్ర రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ షో రూంను ప్రారంభించిన

### -త్రిదండి అహూబిలా రామానుజ జీయర్ స్వామీజీ





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు లో కొత్త బస్టాండ్ కు సమీపంలో ఎత్నిక్ అపెరల్ రిటైలర్ సాయి సిల్క్స్ కళామందిర్ కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 59 వ షో రూం ను శ్రీశ్రీశ్రీ త్రిదండి అహూబిలా రామానుజ జీయర్ స్వామీజీ ప్రారంభించారు.ఈ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం సతీమణి,అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ వచ్చారు.జ్యోతి ప్రజ్వలన చేశారు.తొలుత రామానుజ జీయర్ స్వామీజీ షాపు ప్రారంభం తర్వాత అర్చకుల మంత్రోర్చన తో వరలక్ష్మి పూజలో పాల్గొన్నారు.షో రూం ను కలియతిరిగారు.ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి,కళ్యాణ్ లు మాట్లాడారు.ఏపీ,తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు లో సేల్స్ రంగంలో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అల్ట్రా ప్రీమియం,ప్రీమియం చీరలు, లెహంగాలతో పాటుగా మేన్స్,కిడ్స్,ట్రెడిషన్వ స్త్రశ్రేణి... బనారాసి,పటోల, కోట,పైథాని, ఆర్గంజ, కుప్పడం, కాంచీపురం వంటి అనేక రకాల ఉత్పత్తులను అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ స్టేట్ లో ఇది 26 వ స్టోర్ అన్నారు.ఖమ్మంలో రిటైల్ కార్యకలాపాలు ప్రారంభిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. రిటైల్ విస్తరణ వ్యూహం ద్వారా ఎత్నిక్ వేర్ మార్కెట్ లో విస్తరించడం ద్వారా వృద్ధిని సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.లాస్ట్ ఇయర్ మొత్తం ఆదాయంలో 44.90 శాతం తెలంగాణ నుంచి వచ్చినట్లు తెలిపారు. చీరల విక్రయాలలో 50 శాతం వాటా కలిగిన దక్షిణ భారత మార్కెట్ పై దృష్టి పెట్టాలని ఎస్ఎస్కె ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు.

# ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా అందిస్తున్న జీరో విద్యుత్తును సద్వినియోగం చేసుకోండి

**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమల్లో భాగంగా నిరుపేద కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు జీరో కరెంట్ ను ఉచితంగా ప్రభుత్వము అందిస్తుందని కనుక నిరుపేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.సోమవారం భద్రాచలంలోని ఆదర్శనగర్ లో నిరుపేదలైన కుటుంబాలకు గృహ జ్యోతి జీరో విద్యుత్ బిల్లును తీసి వినియోగదారులకు ఐ టి డి ఏ పి ఓ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన కుటుంబాలకు గృహ జ్యోతి 200 యూనిట్ల లోపు జీరో కరెంటు బిల్లు మినహాయింపు ఉంటుందని ప్రకటించినందున నిరుపేదలైన కుటుంబాలు ఇష్టానుసారముగా విద్యుత్తును వృధా చేయకుండా వారికి అవసరానికి సరిపడా మాత్రమే విద్యుత్తును వినియోగించుకోవాలని. ప్రతి కుటుంబం తప్పనిసరిగా మంచిగా పని చేసే మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకొని కరెంటును ఆదా చేసుకుంటూ అవసరమైనంతవరకే విద్యుత్తును వాడుకోవాలని ఆయన గృహిణులకు సూచించారు.ఇండ్లలోని మీటర్లను పరిశీలించి మీటర్లు సక్రమంగా నడిచే విధంగా సంబంధిత విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని మీటర్లలో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసి లేదా కొత్త మీటర్లను అమర్చి వాటిని ఏ విధంగా జాగ్రత్తపరుచుకోవాలో ఇంటి యజమానులకు తెలియజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఏపీవో పవర్ మునీర్ పాష, విద్యుత్ శాఖ ఏడిఈ వేణు, ఏ ఈ రాజారావు, లైన్ ఇన్స్పెక్టర్ సర్వేశ్వరరావు, లైన్మెన్ త్రినాథ్ రెడ్డి, స్పాట్ బిల్లర్ సుబ్రహ్మణ్యం ,తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట పిహెచ్సి ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జెవిఎల్ శిరీష సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈడిడి క్యాలెండర్ను పరిశీలించారు. అనంతరం మండలంలో రెండో రోజు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని వీక్షించి సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. రెండవ రోజు మిగిలిపోయిన పిల్లలకు మూడవరోజు పోలియో చుక్కలు వెయ్యాలని తెలిపారు. అనంతరం పిహెచ్సి పరిధిలో గొత్తి కొయ్యలు నివసిస్తున్న ప్రాంతాలను ఆమె సందర్శించి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలు- పిల్లలకు వ్యాక్సినేషన్, కుటుంబ నియంత్రణ తదితర విషయాల గురించి మాట్లాడారు. వలస కూలీలు కుటుంబ నియంత్రణ కు సంబంధించిన ఆపరేషన్లు పిహెచ్సి ఆధ్వర్యంలో ఉచితంగా చేయిస్తామన్నారు ప్రభుత్వ వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి ప్రియాంక సిబ్బంది పూలమ్మ, ఎస్తర్ రాణి, కృష్ణయ్య, శారారాణి తదితరులు ఉన్నారు.

# 'సఖి' సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**– డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలారపు పద్మ**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ జాగృతి స్వచ్ఛంద సహకార సంస్థ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పోరారపు పద్మ, లీగల్ కౌన్సిలర్ సునీత అన్నారు.సమాజంలో మహిళలు హక్కుల కోసం నిలబడాలని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం జరిగిన మహిళా సాధికారత సదస్సులో వారు మాట్లాడారు. సంస్థ కన్వీనర్ బి. సరిత ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ జాగృతి స్వచ్ఛంద సహకార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోలారపు పద్మ తులత అధ్యక్ష ఉపన్యాసం చేశారు. నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నో సంస్థలు పని చేస్తున్నాయని అటువంటి వాటిలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఒకటని ,ఈ సంస్థ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు హక్కుల కోసం నిలబడాలని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన వక్త లీగల్ కౌన్సిలర్ సునీత మాట్లాడుతూ నేడు సమాజంలో స్త్రీలు రకరకాలుగా ఎదుర్కొంటున్న కుటుంబ హింస, వరకట్న వేధింపులు, యాసిడ్ దాడులు, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, వ్యాపార పరమైన లైంగిక దోపిడీ, ఆడపిల్లలు అమ్మకం అక్రమం రవాణా వంటి హింసల నుండి స్త్రీలను కాపాడుకున్న ప్రయత్నంలో కుల, మత ,వర్గ ,విద్య ,ఆర్థిక స్థితి ,వివాహ ,జాతి విభేదముల కతీతంగా, వైద్య, పోలీస్, న్యాయ ,తాత్కాలిక వసతి, కౌన్సెలింగ్ సేవలు, అత్యవసర పరిస్థితిలో ఉచిత వాహన సదుపాయం కూడా కలవని, ప్రత్యేక పరిస్థితులలో హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 181 ఫోన్ చేసి సఖి ద్వారా సేవలు పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.సరిత, వైస్ ప్రిన్సిపల్ ఎస్. బిందుశ్రీ ,ఎస్.ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా పేరు చెప్పి రెచ్చిపోతున్న లక్క మధు.

**-ఏజెన్సీలో చట్టాలు ఉల్లంఘిస్తూ ఫామ్ హౌస్ కట్టుకున్న వైనం.**

**-కరకగూడెం నుండి మణుగూరు వరకు భూఆక్రమణ దందాలే.**

**-లంక భూములు సైతం వదలడు**

**– ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు**



మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్) – బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా పేరు చెప్పి లక్క మధు రెచ్చిపోతున్నడని, ఏజెన్సీలో చట్టాలు ఉల్లంఘిస్తూ ఫామ్ హౌస్ కట్టుకున్నడని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు ఆరోపించారు. సోమవారం తుడుం దెబ్బ ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణుగూరు మండలం మల్లారం గ్రామపంచాయతీలో 49 సర్వే నెంబర్లు అసైన్మెంట్ ల్యాండ్, రథం గుట్ట పక్కన ఫారెస్ట్ కంపార్ట్మెంట్ భూమిని ఆక్రమించి ఏజెన్సీ చట్టాన్ని ఉల్లంఘించి గిరిజన భూములను దోచుకున్న ఘనుడు లక్కమదు అన్నారు. అక్రమణ పై పూర్తిస్థాయిలో జిల్లా ఉన్నత స్థాయి అధికారులు దృష్టిపెట్టి విచారించి ఆ భూములను గుర్తించాలని, బినామీలని అడ్డం పెట్టుకొని నడుపుతున్న లక్క మధు దందా అని అరికట్టాలని ఈ సందర్భంగా, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు విజ్ఞప్తి చేశారు. లక్క మధు సుమారు 25 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకునేదాకా పోరాటం సాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామ్మన్నారు. ఈ భూములను పేదలకు పంచాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డబ్బా కట్ల సుమన్, ప్రచార కార్యదర్శి తాటి మధు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన బిఎస్పీ నేత బానోత్ రవీంద్రనాయక్.

ఇల్లందు టౌన్, సూర్య (మేజారన్యూస్)- బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ ఆధ్వర్యంలోఇల్లందు నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పార్లమెంటరీ ఎన్నికల వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ బానోత్ రవీందర్ నాయక్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ పార్లమెంటు స్థానాన్ని బహుజనులందరూ నిరంతరంగా భారీ పెద్ద ఎత్తున ప్రచారం చేసి ఊరు వాడలో ఏనుగు గుర్తుపై అవగాహన కలిగించేల చేసి బహుజన సమాజ్ పార్టీని గెలిపించాలని, కుమారి బెహింజి మాయావతి చిరుకానుకగా అందించాలన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యానికి అందరూ అహర్నిశలు శ్రమించి మహబూబాబాద్ పార్లమెంటు స్థానాన్ని గెలిపించే దిశగా అందరూ పనిచేయాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడే దిశగా పనిచేయాలన్నారు . ఈ కార్యక్రమంలో మహబూబాద్ పార్లమెంటరీ ఇంచార్జ్ బానోత్ రవీందర్ నాయక్ తో పాటు అజ్మీర వెంకన్న నాయక్ , రాయల శ్రీను, గార్ల మండల అధ్యక్షులు మాలోత్ సుధాకర్ నాయక్, ఉపాధ్యక్షులు ఎరుకల శ్రీను, ప్రధాన కార్యదర్శి బానోత్ దీప్లా, సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జీతాలు లేక ఇబ్బంది పడుతున్న పంచాయతీ కార్మికులు.

- పూట గడవక ఇబ్బందులు పడుతున్న పారిశుద్ధ్య కార్మికులు.
-అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి జీతాలు వచ్చేలాచూడాలి.
-ఎస్ టి ఓ లో చెక్కుల పెండింగ్.
-డిజిటల్ కి నిలిపివేతతో కష్టాల



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో పారిశుధ్య కార్మికుల కష్టాలు వర్ణణాతీతం. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు జీతాలు రాక అష్టకష్టాలు పడుతున్నారు. ఒకటికాదు.. రెండు కాదు.. ఏకంగా మూడు నాలుగు నెలలుగా జీతాలు అందడం లేదు.దీంతో కుటుంబ పోషణ కోసం దొరికిన పైసలు తెచ్చుకుంటుండడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.శానిటేషన్ వి భాగంలో పూట గడవలేని వారే పనిచేస్తుంటారు. అలాంటి వారికి అనేక కారణాలతో నెలల తరబడి వారికిచ్చే చిన్న జీతాలను నిలిపి వేస్తే కుటుంబం ఎలా గడుస్తుందో తెలుసుకుంటే మనసు తరుక్కుపోతుంది. జిల్లాలో కొన్ని చోట్ల నాలుగు నెలల జీతాలు రావాల్సి ఉన్నది.మరికొన్ని చోట్ల రెండు నెలలు అందాల్సి ఉన్నది.

-ప్రతి జీపీలో నెలలుగా పెండింగ్..

మండలం లో అన్ని గ్రామ పంచాయతీల్లో దాదాపు మూడు నాలుగు నెలల జీతాలు పారిశుధ్య కార్మికులకు అందాల్సి ఉన్నది. జనవరి, ఫిబ్రవరి వేతనాలు రావాలి. ఫిబ్రవరి ఒకటో తేదీతో సర్పంచుల పదవీకాలం ముగియడంతో జనవరిలోనే జీపీ అ కౌంట్లన్నీ లాక్ అయ్యాయి.కొన్ని చిన్న గ్రామ పంచాయతీల్లో డబ్బులు లేక కార్మికులకు వేతనాలు ఇవ్వలేదు.

**-డిజిటల్ కీకి బ్రేక్..**

ప్రతి గ్రామ పంచాయతీకి ఎస్ఎఫ్సీ, 15వ ఆర్థిక సంఘం నిధుల అకౌంట్లు వేర్వేరుగా ఉంటాయి. వీటికి అదనంగా గ్రామ పంచాయతీ అకౌంట్ ప్రత్యేకంగా ఉంటుంది. అయితే కార్మికుల వేతనాలు మాత్రం ఎక్కువగా ఎస్ఎఫ్సీ అకౌంట్ ద్వారానే చెల్లింపులు జరుగుతాయి. ఇక 15వ ఆర్థిక సంఘం నిధుల లావాదేవీలన్ని డిజిటల్ అకౌంట్ ద్వారానే జరుగుతాయి. ఇందుకు సంబంధించిన నిర్వహణ జిల్లా కేంద్రం నుంచి ఉంటుంది.ఎన్నికలకు ముందు నుంచి ఎస్ఎఫ్సీ నిధుల లావాదేవీలు ట్రెజరీ కార్యాలయాల్లో పూర్తిగా నిలిచిపోయాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు గడిచినా గ్రామ పంచాయతీ కార్మికుల చెక్కులకు మాత్రం మోక్షం రావడం లేదు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి డిజిట ల్ కీ లాక్ను క్రమం చేస్తే కనీసం కార్మికుల జీతాల సమస్యనైనా తొలగిపోయే అవకాశం ఉన్నది. మండల అధికారులు జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు విడుదలయ్యేలా చూడాలని అధికారులను కోరుకుంటున్నారు.

## నూతన సీఐ అశోక్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపిపి ముత్తినేని సుజాత



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ ) - అశ్వాపురం నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి నీ సోమవారం పోలీస్ స్టేషన్ లో ఎంపిపి ముత్తినేని సుజాత మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎంపీపీ సీఐనీ శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు శర్పియుద్దిన్, ఎస్కే. ఖదీర్, ఎంపీటీసీ ఏనిక రవి, మాజీ సర్పంచ్ పోడియం అనిల్, కాంగ్రెస్ నాయకులు బొబ్బాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీలో చేరికలు

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని మొండికుంటలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి నాయకత్వంలో బూర్గంపాడు మండలం తెలంగాణ ఉద్యమకారులు సీనియర్ నాయకులు మూల నాగిరెడ్డి, విద్యార్థి నాయకులు రవి తెలంగాణ జన సమితి పార్టీ విధానాలు నచ్చి తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పనిచేయడానికి ముందుకు వచ్చి నాయకులకు జన సమితి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి నాయకత్వంలో కండువాలు కప్పి ఆహ్వానించి వారికి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జన సమితి పార్టీ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వాన్ని పైన నమ్మకంతో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల సాధన కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. వారి పోరాటానికి తెలంగాణ సమాజం నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యమకారులు మేధావులు విద్యార్థులు మద్దతు తెలియజేసి తెలంగాణ సహజ వనరులను సంపదను కాపాడాలని తెలంగాణలో జన సమితి పార్టీని మరింత బలోపేతం చేసి తెలంగాణ ప్రజల అమరవీరుల ఆకాంక్షలు సాధన కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ అవినీతి లేని సమాజం కోసం ఆత్మ గౌరవం గా బతికే సమాజం కోసం తెలంగాణ జన సమితి పార్టీ పనిచేస్తుందని పార్టీని భవిష్యత్తులో మండల గ్రామస్థాయిలో నిర్మాణం చేపట్టాలని అందుకు అనేక మంది ఉద్యమకారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జన సమితి పార్టీ కార్యకర్తలకు ఉద్యమకారులకు అన్నివేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి పిప్పాల శ్రీనివాస్, బూర్గంపాడు మండల సీనియర్ ఉద్యమ నాయకులు మూల నాగిరెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.



## జాతర ఏర్పాట్లు పరిశీలించిన తహశీల్దార్..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఈనెల 7 నుండి 9 వరకు జరిగే జాతర ఏర్పాట్లను సోమవారం తహశీల్దార్ డీ జగదీశ్వర్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, సౌకర్యాల గురించి ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ఆలయ సిబ్బందికి సూచించారు.ఆయన వెంట తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, దేవాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు. ది

## శివాలయంలో అన్నదానం...

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఉప దేవాలయం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గోత్రనామార్చనలు, ధూపసేవా నాగ హారతి కార్యక్రమాలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని తహశీల్దార్ కార్యాలయ రికార్డ్ అసిస్టెంట్ మన్నె వీరేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది సెల్ నెం 9959108107 ను సంప్రదించాలన్నారు.



## పోలియో చుక్కల కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖల సూచనల మేరకు పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. జీరో నుండి ఐదు సంవత్సరాల వయసు కలిగి భవిష్యత్తులో పోలియో వ్యాపించకుండా ఉండే ప్రయత్నంలో భాగంగా సుభాష్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రతి ఇంటింటికి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, అంగన్వాడీ వర్కర్లు ,ఆరోగ్య సేవ కార్యకర్తలు వెళ్లి పల్స్ పోలియో చుక్కల ప్రాముఖ్యతను తెలియజేస్తూ 0 నుండి 5 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ టి రాజు మాట్లాడుతూ నేడు ప్రపంచంలో చిన్న వయసులో శారీరకంగా దృఢంగా ఉన్నప్పటికీ భవిష్యత్తులో పోలియో ద్వారా శారీరక వైకల్యం రాకుండా ఉండే ప్రయత్నంలో భాగమే ఈ పల్స్ పోలియో ప్రధాన ఉద్దేశమని ,కావున ప్రతి ఒక్కరికి ఈ పోలియో వ్యాధిపై అవగాహన ఉండాలని తోటి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరిని చైతన్యపరచాల్సిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పైన ఉందనే విషయాన్ని తెలియజేస్తూ ఇటువంటి కార్యక్రమాలలో ముందుండాలని వాలంటీర్లకు సూచించారు .ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ గ్రామపంచాయతీ సెక్రటరీ రజినీకాంత్ కూడా పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ సభకు స్థలాల పరిశీలన



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - ఈనెల 11న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురంలో నిర్వహించే సభ కోసం స్థలాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యతో కలిసి సోమవారం పరిశీలించారు. భద్రాచలం పర్యటనలో భాగంగా బూర్గంపహాడ్ మండలంలోని లక్ష్మీపురంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్రమంలో స్థలాలను పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, ఇంగువ రమేష్, బాదం రమేశ్రెడ్డి, క్రాంతిరెడ్డి, మహిమూదాఖాన్, భజన సతీష్, భజన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... భద్రాచలం కు చెందిన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కల్లూరు వెంకటేశ్వరరావు 2017 నవంబర్ 19 న భద్రాచలం టౌన్ పోలీస్ వారికి ఇచ్చిన తన ఫిర్యాదులో భద్రాచలం టౌన్ శ్రీ కృష్ణ దేవాలయం కు చెందిన సత్రం లీజు కు నడుపుతున్న స్వరాబు రామకృష్ణ తన సత్రంలో హత్య జరిగినదని తెలుపగా ఆ సత్రంనకు వెళ్లి తెలుసుకోగా 2017 నవంబర్ 18 న భార్యాభర్తల మని చెప్పి బి. నగేష్ బి. అనిత అని వారిది ఖమ్మం అని తెలుపగా 102 రూమ్ ఇచ్చామని, తదుపరి ముగ్గురు వచ్చి ఆ పేరు గలవారు మావాళ్ళే అని తెలుపగా రూమ్ నె. 104 అలాట్ చేశామని తెల్లవారి వారు వెళ్లిపోయారని రూమ్ ఊడుచుటకు పని మనిషి వచ్చి చూడగా బెడ్ పై రక్తపు మరకాలున్నాయని, రూమ్ లోని బాత్రూం లో మహిళ శవం ఉన్నదని చూపించిగా, చూసి భద్రాచలం టౌన్ పి. ఎస్. లో అప్పటి ఏ. ఎస్. ఐ. బి. హరిసింగ్ కు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. అనంతరం దర్యాప్తులో, కామేపల్లి మండలము పొన్నేకల్లుకు చెందిన వెల్దాసు సత్తయ్య కుమార్తె అనిత ను గోపి కి ఇచ్చి వివాహం చేశారని, వారికి ఇద్దరు పిల్లలు అయిన తదుపరి, కారేపల్లి మండలం లింగ్యాతండా కు చెందిన బోడ నాగేశ్వరరావు ఏ నగేష్ తో అక్రమ సంబంధం పెట్టుకున్నదని చాలాసార్లు పంచాయతీలు జరిగి పంచాయతీలో తీర్మానం చేసినప్పటికిని ఎవరికీ వారే ఉండాలి అని తీర్పు ఇచ్చినారు, అనిత తన భర్త గోపితో విడాకులు తీసుకున్నది. తదుపరి అనిత తన పిల్లలు పెద్దవాళ్ళావుచున్నారు నాగేశ్వర్రావును రావద్దని చెప్పినప్పటికి వస్తుండే వాడని మళ్లీ అనిత మరొకరి తో ఉంటున్న దనే అనుమానం తో నాగేశ్వరావు పంచాయతీ పెట్టగా నాగేశ్వర్ రావు కు రూ 10 వేలు జరిమానా వేశారని, ఆ వెంటనే అనిత నాగేశ్వరావు ను చెప్పుతో కొట్టగా , అనిత కు రూ 10వేల జరిమానా విధించారు. ఆ అవమానం మనసు లో పెట్టుకున్న నాగేశ్వర్ రావు కారేపల్లి మండలం దుబ్బ తండా కు చెందిన బానోతు నరేష్, వంకుడోత్ సంకి, చీమలపాడు కు చెందిన పేరం లక్ష్మయ్య లతో రూ .50 వేలకు సుఫారి మాట్లాడుకొని రూ 10వేలు అడ్వాన్స్ ఇచ్చి ప్లాన్ ప్రకారం అనితను భద్రాచలం తీసుకొని వచ్చి, తదుపరి మిగతా వారు వచ్చి, ఆ రాత్రి మద్యం త్రాగి, అనిత కు మద్యం త్రాగించి ఆమె నిద్రలో యుండగా నాగేశ్వరావు అనిత చాతి పై కూర్చొగా వంకడోత్ సంకి, పేరం లక్ష్మయ్య ఆమె కాళ్ళు చేతులు గట్టిగా పట్టుకోగ, బానోత్ నరేశ్ కత్తి తో పొడిచాడని, అనిత నాగేశ్వర్రావు వేలును కొరకగా, ఇంకా బ్రతికే ఉందని తాను కూడా కతి తో పొడిచి టవల్ తో ఊపిరి ఆడకుండా చేసిచంపి శవాన్ని బాత్రూం లో పడేసి, శవం కు ఉన్న ఆభరణాలు దొంగిలించుకొని వెళ్లిపోయారని, అప్పటి ఏ. ఎస్. పి. సునీల్ దత్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసులు దర్యాప్తులో తేలగా నాగేశ్వరరావు తల్లి బోడ ద్వాలి నాగేశ్వరరావు భార్య బోడా లక్ష్మితో పాటు ఆరుగురిపై కేసు నమోదు చేసుకొని కోర్టులో ఛార్జిషీట్ అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సత్యనారాయణ రెడ్డి దాఖలు చేశారు. కోర్టులో పదహారు మంది సాక్షులను విచారించారు. బోడ నాగేశ్వరరావు ఇలియాస్ నగేష్, బానోతు నరేష్ పై నేరం రుజువు కాగా, వారిద్దరికి జీవిత ఖైదు, చేరి మూడు వేలు మొత్తం ఆరు వేలు జరిమానా విదిస్తూ తీర్పు చెప్పారు. కేసు విచారణ లో నాగేశ్వరరావు తల్లి బోడా ద్వాలి మరణించారు. మిగతా వారిపై కేసును కొట్టి వేశారు ప్రాసిక్యూషన్ను పబ్లిక్ ప్రాసెక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి నిర్వహించారు. కోర్టు లైజనాఫీసర్ ఎన్.వీరబాబు కోర్టు డ్యూటీ ఆఫీసర్ (కోర్ట్ పి. సి. వై. సుధీర్ )లు సహకరించారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**– ఐఎన్.టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సత్తుపల్లి జె.వి.ఆర్ సి.హెచ్.పి డి.జి.ఎం సోమశేఖర్ ని ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం కలిశారు. ఈ క్రమంలో ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు, మౌలిక సదుపాయాలు ఇన్సెంటివ్ , క్యాంటీన్, డస్ట్ అలవెన్స్, లిఫ్ట్ ఇతర సమస్యలను పరిష్కరించాలని రజాక్ కోరారు. సానుకూలంగా స్పందించిన డి.జి.ఎం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు నాగేశ్వరరావు, నాగేందర్రావు, నగేష్, నాగయ్య, రామారావు ,బాలాజీ , క్రాంతి కుమార్ , కోటి , మురళి, శ్రీధర్ , రాజేందర్ , రమేష్ , సతీష్, రవికుమార్ , సురేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వర్క్ షాప్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫాం పంపిణీ



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కొత్తగూడెం సెంట్రల్ వర్క్ షాప్,బిఫవర్ హౌస్,సబ్ స్టేషన్ హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్ ను ఏఐటియూసి నాయకులు పంపిణీ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ విజ్ఞప్తి మేరకు కాంట్రాక్టర్ దాడి సత్యనారాయణ యూనిఫామ్ ను అందజేయగా వాటిని సోమవారం ఏఐటియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ రామశంకర్ చేతుల మీదుగా కాంట్రాక్ట్ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అడిగిన వెంటనే యూనిఫామును అందజేసిన కాంట్రాక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంట్రాక్ట్ కార్మికులు యూనిఫామ్ తో పాటు రక్షణ పరికరాలను ధరించి ఎటువంటి ప్రమాదాల బారిన పడకుండా విధులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి శ్రీనివాస్, కె రాజు, సరోజ రమేష్, కరీం ,రమాదేవి, వినోద్, నాగరాజు, కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారులకు ముందు స్థలం చూపించండి

**–నంబర్లు వేసి స్థలాలు లబ్ధిదారులకు కేటాయించాలి**

**బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్,సేవ్ కొత్తగూడెం కన్వీనర్ జలాల్**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )– గత ప్రభుత్వ హాయంలో ఇల్లు లేని లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను నెంబర్లు వేసి స్థలాలను చూపించాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్,సేవ్ కొత్తగూడెం – సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలో ఇల్లు లేని వారికి కేటాయించిన స్థలాలను లబ్ధిదారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో లబ్ధిపొందే ఉదేశ్యంతో ఎన్నికలకు ముందు హడావుడి గా ఇంటిస్థలాలకు పట్టాలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రెవెన్యూ,మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్థలాలను లబ్ధిదారులకు అప్పగించకపోతే పోరాటం ఆగదని నిరసన నిద్రతో అధికారులను నిద్ర తట్టి లేపుతామని,పేద ప్రజల కోసం మేము చేస్తున్న ఈ పోరాటానికి సామాజిక ఉద్యమకారులు,పేదల పక్షాన పోరాటం చేసే పార్టీలు కలిసి రావాలన్నారు. లబ్ధిదారులు ప్రజాప్రతినిధులను నిలదీయాలన్నారు. అర్హత లేని వారు ఉంటే ఇంతకాలం మున్సిపల్ పాలకవర్గంలో ఎందుకు ప్రశ్నించలేదు ఎన్నిసార్లు కంప్లైంట్లు పెట్టారో, బహిరంగంగా ప్రకటించండన్నారు. అధికారం ఏటు ఉంటే అటు మొగ్గు చూపే అధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు. కాలయాపన చేయకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలని స్థలం చూపించాలని,అధికారులు పాలకవర్గం పనిచేయకపోతే నిలదీయడం తప్పని చెప్పడం ప్రశ్నించే పార్టీలకు మంచిది కాదని అది భవిష్యత్తుకు వారి మానుగాడకే ప్రశ్నార్ధకంగా మారే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో పోరాటం కొనసాగుతుందని అనేక సమస్యల మీద ఉద్యమాలు చేయడం తప్పదని ఆ వైపే నడుస్తామని ఆపేశక్తి ఎవరికీ లేదని హితవు పలికారు. ఈరోజు లబ్ధిదారులతో స్థలం పరిశీలించి పలువురు సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగు ప్రదీప్,సాయి,గౌస్,అక్బర్, తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ బిజెపి ప్రభుత్వం నుంచి దేశాన్ని కాపాడుకుందాం.



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) – కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ప్రభుత్వమని, బీజేపీ నుండి దేశాన్ని కాపాడుకుందామని భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో మంచికంటి భవన్ లో జరిగిన సమావేశంలో వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రైతులు కనీస మద్దతు ధరల చట్టం సి 2ం, కోసం పోరాడుతున్నారని, దేశానికి అన్నం పెట్టే రైతుల పక్షాన లేకుండా బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ లకు అప్పగించే నూతన చట్టాలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. నేటికీ హర్యానా పంజాబ్ రైతులు డిల్లీ సరిహద్దు లో ఆందోళన చేస్తుంటే వారిపై టియర్ గ్యాస్,రబ్బర్ బుల్లెట్లతో దాడి చేయడం సిగ్గు చేటన్నారు, నూతన విద్యుత్ రెగ్యులేటరీ చట్టాన్ని రద్దు చేయాలని, కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకం ప్రకారం ప్రతి కుటుంబానికి 200రోజుల పని, రూ 600ల వేతనం ఇవ్వాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14రకాల వస్తువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ దేశ భవిష్యత్తు కు ప్రమాదం గా మారాడని విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ని ఓడించి దేశ రాజ్యాంగాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని , లౌకిక తత్వాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. దేశం లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ను టోకున వేలం వేసి అమ్మేయడం వల్ల నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగిందని దీంతో దేశంలో రైతులు, కార్మికులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు కేంద్ర మోడీ ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తున్నారన్నారు. ప్రజా పోరాటాలను అణచడానికి,ప్రజల దృష్టిని మళ్ళించడం కోసం హిందూ మతాన్ని అడ్డు పెట్టుకోవడం కోసం మోడీ చేసే విన్యాసాలు, నాటకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, వినోద తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయల అభివృద్ధికి నిధులు కేటాయించండి ...

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)– దేవాదాయ ధర్మాదాయ రాష్ట్ర కమిషనర్ అనిల్ కుమార్ ను సోమవారం హైదరాబాదులో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని హరిహర క్షేత్రం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయాలలో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశామని కమిటీ నీ ఆమోదించాలని, నియోజకవర్గంలో పలు పురాతన దేవాలయాలు ఉన్నాయని ఆ దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందించి నియోజకవర్గంలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారన్నారు.



# గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..







**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 4:** గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి కూసుమంచి మండలం గురువాయిగూడెం లో గృహజ్యోతి పథకం క్రింద చీమల సుధాకర్ రెడ్డి, చీమల వెంకట్ రెడ్డిల ఇండ్లకు వెళ్లి జీరో బిల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభయహస్తం క్రింద 6 గ్యారంటీలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పేదవాని వైద్యానికి రూ. 10 లక్షల ఉచిత వైద్యం అందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటికే 18 కోట్ల ఆడబిడ్డలు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారన్నారు. 4 రోజుల క్రితం మరో 2 గ్యారంటీలు ప్రకటించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరంట్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 11న మరో గ్యారెంటీ ఇందిరమ్మ ఇండ్లను సీఎం భద్రాచలం రాములవారి సన్నిధిలో ప్రారంభిస్తారన్నారు. ప్రతి నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే తెల్ల రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు. ఆడబిడ్డలకు రూ. 2500 ల భరోసా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. 82 రోజుల్లోనే 25200 ఉద్యోగాల నియామకం చేసినట్లు, మెగా డిఎస్సి చేపట్టి, 11062 ఉద్యోగాలు టీఎస్ పిఎస్సి ద్వారా భర్తీ చేయనున్నట్లు ఆయన అన్నారు. గ్రూప్ 1, 2, 3, 4 ల ద్వారా వేలాది ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీ అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ప్రజల కోరికలు వందకు వంద శాతం తీరుస్తామన్నారు. ఉద్యోగస్తులకు 5వ తారీకులోపే జీతాలు వారి ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు. అంతకుముందు మంత్రి గురువాయిగూడెం గ్రామంలో రూ. 7 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు ప్రారంభం







**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు ఖమ్మం లో మార్చి 4వ తేదీన (డి వీకే,భాస్కర్ నంది నగర్) భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా మొదటి రోజు మహాసభల ప్రారంభ సూచకంగా అరుణ పతాకాన్ని పిసిసి సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ కార్యదర్శి సుభాష్ దేవ్ ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుఆహ్వానం పలికారు. రుణోదయ సాంస్విక సమైక్య కళాకారులు ఓ అరుణ పతాకమా చే గోనుమా రెడ్ సెల్యూట్, బాంబు ల వర్షం కురిసినా బారు పిరంగలు మోగిన ఎ తిన జండా దించకోయ్ అరుణ పతాకకు జై పాటలు పాడారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి సందేశం ఇచ్చారు. ప్రతినిధులకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా మహాసభలకు హాజరైన జర్మన్ కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్ పి డి నాయకులు సుష ప్రసంగిస్తూ ప్రపంచంలో సంప్రదాయ సామ్రాజ్యవాద దేశాలు ఉన్నాయనీ, వీటికి వ్యతిరేకంగా పోరాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న భారతదేశ పరిస్థితులను విశ్లేషిస్తూ వాటిని మార్చుకొని ఒక పార్టీగా మాసులైన్ గా ఏర్పడటం అభినందనియమన్నారు. ఇదే భారతదేశానికి మంచి మార్పుగా విశ్లేషించారు. అంతర్జాతీయ ఉద్యమానికి కూడా చాలా ఉపయుక్తం అవుతున్నదన్నరు నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మసాల్) కేంద్ర నాయకులు ఠాగూర్ కనాల్ మాట్లాడుతూ, మూడు విప్లవ పార్టీలు కలిసి ఒకే విప్లవ పార్టీగా ఏర్పడటం అంతర్జాతీయ ముఖచిత్రంలో కూడా ఇది ఫస్తున్నదనారు. ఇరుదేశాలలోప్రజలు, మహిళలపై దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. ఒకే మతం ఒకే సంస్కృతి పోతున్నదని అన్నారు. భారత్లో ని బహుళ విధానం స్థానంలో ఒకే మతం ఒకే నేషన్ తీసుకురావడానికి ఆర్ఎస్ఎస్ బిజెపి పనిచేస్తున్నది అన్నారు. నేపాల్ లో రాజ్య వ్యవస్థ పోయి గణతంత్ర వ్యవస్థ వచ్చిందని అది ఇంకా ప్రజాస్వామ్యం వైపు ప్రయాణం పూర్తి కాలేదు అన్నారు. మళ్లీ నేపాల్ లో నిరంకుశ రాచరికం పునరుద్ధరణ కోసం ఓడిపోయిన పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.భరత్ లో ఆర్ఎస్ఎస్ నిరం కుశత్వన్ని నెలకొల్పటానికి ధర్మం పేరు మీద ప్రయత్నిస్తున్నారు. ఇరుదేశాలలో గణతంత్ర రాజ్యాలను నిర్మూలన చేసి, నిరంకుశ రాజ్యాలను తేవాలని పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు ఐక్య పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీలంక నుండి శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ సందేశాన్ని పంపారు. యూనిటీ కమ్యూ నిస్ట్ పార్టీ నాయకులు మురుగేషన్ పరస్రామన్ ప్రసంగించారు. అదేవిధంగా సిపిఐ ఎంఎల్ రెడ్ ఫ్లాగ్ నాయకులు సందేశం ఇచ్చారు. జర్మమన్ కమిషనర్ పార్టీ నాయకులు మహాసభలో పాట పాడారు. అదేవిధంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు అమరవీరులను గానం చేశారు.మహాసభలు ప్రారంభానికి ముందుగా ప్రతినిధులు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. మాసాల వేదిక మీద యూనిటీ మహాసభల ఆర్గనైజింగ్ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, పోటి రంగారావు, సుభాష్ దేవ్, సంజయ్ సింగ్ వి, దేవత శర్మ కే రమా,కేజీ రామచందర్, రిషి, కెచ్చేలా రంగయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, దినేష్ గోహైన్, అలెక్,తదితరులు వేదిక మీద ఆసిన్ లైనారు. మహాసభ హాలు నినాదాలతోకూడిన ఫ్లెక్సీలతో అలంకరించినారు.



## కూసుమంచి మండలం గురవాయి గూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్...



ధనిక రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి పోయాడు గత ముఖ్యమంత్రి కేసీఆర్... బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఉద్యోగుల కు 15 వ తారీకు వరకు జీతాలు ఇవ్వలేదు... ఇందిరమ్మ ప్రభుత్వం లో 5 వ తారీకు లోపే జీతాలు ఇస్తున్నాం... ఇన్ని మంచి కార్యాక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి భవిష్యత్ లో కూడా మీరు అండగా ఉండాలి... ప్రతిపక్షం వాళ్ళు ఇందిరమ్మ ప్రభుత్వం మీద అవాకులు చవాకులు పేలు తున్నారు... ఈనెల 11 న భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారు... మహిళలకు 2500 ఇచ్చే కార్యక్రమం కూడా తప్పకుండా అమలు చేస్తాం....